


# స్వర్గము నరకం

వై. యమ్. శర్మ

"ఓహో చాలుగాని, తల్లీ, నీ పొలుబత్తే సంబడం, పిల్లవాణ్ణి నా చేతికిచ్చి, పోయి పొయ్యిలోపల కూడ తిరగెయ్యి. వాడు వచ్చేవేళైంది. అదరాబాదరా రెండు మెతుకులు కొరికి ఆఫీసుకు పరిగెత్తుతాడు." అర్భణ్ణి పాపను అందుకుంటూ ఆడబిడ్డ చేసిన హితోపదేశం.

"గొడ్రాలికి కెలా తెలుస్తుంది బిడ్డల పెంపకం?" వెనకనుంచి వినిపించిన ఎత్తిపొడుపుతో తల్లడిల్లి పోయింది శకుంతల. తన సొంతబిడ్డనైతే లాగా బలవంతాన పడలాక్కోగలిగేదా ఎంత అధికారం చలాయించే ఆడబిడ్డయితేనూటుకు?

పెళ్ళిచూపులకు వచ్చినప్పుడు, "కళ్ళు తెరవని కసుగందును గాలికి వదిలేసి కన్ను మూసిందే కన్నతల్లి" అని తన్ను కావిలించుకుని బావురుమన్న ఆడబిడ్డేనా కాలి పారాణి మాయకముందే తన్నిలా కసురుకుంటు న్నది? మాట లెంతలో మరిచిపోతారు మనుషులు!

"నువ్వు పరేసం పెత్తే నా అన్న సంసారం తోక తెగిన గాలిపటమైపోతుంది. వచ్చి నీ కడుపున పుత రాను. నా మాట కాదనకు" అని కాళ్ళా వేళ్ళాపడి బలిమాలిన అరుంధతమ్మేనా పదహారేళ్ళ నిండని పసిపిల్లను గొడ్రాలని ఈసడించింది? "ఇంటికి దీపం ఇల్లాల"ని మురిపించిన ఆడబడుచు ఆదరణ ఇంతలో ఇలా మారిందా? అత్తవారింట శుభమా అని అడుగు పెట్టగానే ఇంటికొక్కొక ఒక్క పెద్ద ముత్తయిదుగా గొడ్రాలిగా బతకమనా అర్థమూ శుభమూ తెలియని తన్నాశీర్వదించవలసింది?

చిన్ననాడే తల్లినీ, తండ్రినీ పోగొట్టుకున్న లోకనాథం తనకు దక్కిన పిత్రార్జితం రెండెకరాల కొండ్రతో గడ్డు గాదవేా జరిచి స్కూల్ ఫైనల్ పూర్తిచేసి సర్వీస్ కమిషన్లో సెలెక్టయి తాలూకా గుమాస్తా చేస్తున్నాడు. తనకు మిగిలిన ఒక్క చెల్లెల్ని అల్లారు ముద్దుగా పెంచి కట్నకానుక లివ్వలేక తనకు తెలిసినంతలో కాస్త సిరీ సంపదా కలిగిన కరణంగారిని చూసి ముడిపెట్టేశాడు తన తాలూకా గుమాస్తా పలుకుబడితో. పై అధికారి చెల్లెలని కానివ్వండి తన పైజగుణంవల్లనే కానివ్వండి అరుంధతి మాట కద్దుచెప్పేవాడు కాదు కరణం గోవిందయ్య. దానాదీనా పుట్టినింటా, మెట్టినింటా ఆమె మాట సుగ్రీవాజ్ఞగా చెలామణి అవుతూ ఉంటుంది. తెలియక చిన్నతనంలో అత్తవారి సొత్తు అన్నకు దోచిపెట్టినా తన కడుపున ఓ కాయ కాయగానే అన్న చేతిలో వాయిగుదాళ్ళు ఆడుతూండటం గమనించి రవాణా వెనక్కి మళ్ళించింది. సముద్రమన్నాక అటూ పోటూ ఉంటుందిగా మరి! తెచ్చి పడేస్తూంటే లొట్టలువేసుకు తిని ఈనాడు తన్ను కాదనేందు కెన్ని గుండెలుండాలి తన వదినకు? తన అదుపూ, పొదుపూ ఉండబట్టే తన అన్నా, వదినా పిల్లా పీచూ జంఝాటం లేకుండా చిలకా గోరింకలల్లే కులుకుతూ కూర్చున్నా, ఇంకా ఈ ఇల్లు ఇంతమాత్రం నిలబడగలిగింది! అక్కడికీ తను పోరుతూనే ఉంది, "నీ కడుపు చల్లగా నా పుట్టిల్లు నాలుగిళ్ళు చెయ్యవే, నా తల్లీ" అని. అదృష్టమైన దేవుళ్ళకూ హారతి

*తను చేసే తప్పు బయటపడకుండా ఉండడంకోసం, దాన్ని మరొకరిపైన వేయడం దారుణం... అలా వేస్తేనేగాని కొందరికి రక్షణ ఉండదు. ఒక తప్పు కప్పిపెట్టుకోవడంకోసం నూరు తప్పులు చేయవలసివచ్చినా, నాలిక పదును గల నారీమణులు వెనుకాడరు.*

---

పత్రికలాగా అఖరికి వెలుగు వెలిగి కొడిగట్టి గప్పున ఆరిపోయింది! పదేళ్ళు తను నోచిన నోముల పంట పసిపాప అలా పెంచా పుట్టింట్లోనే కనపాల బడ్డది. ఇక్కడ కనిపెట్టుకుపోర్పుంటే తన ఇష్టం కావాలి? అన్న ఇల్లు నింపేదామని తను పడ్డ తపనకు ప్రతిఫలం మరదలు తన్ను మోసి మూతి ముడుచుకుని చిర్రుబుర్రుమనడం! అంతే, అంతే! మంచికి రోజులు కావు.

పసిబిడ్డకు నామకరణం చేసేప్పుడు భర్త సరసన బారసాల పీటలమీద శకుంతలలో మాతృభావన పరవళ్ళు తొక్కి సిగ్గుతో ఒళ్ళెల్లా మల్లెమొగ్గ లాడింది! పుట్టింట తమ్ముళ్ళనూ, చెల్లెళ్ళనూ స్నానం చేయించి పాలుపట్టి గుక్కపట్టి చేతికిచ్చి ఆడించిందిగాని ఇది 'తన బిడ్డ, తన పేగు, తన జీవితంతో పెనవేసుకున్నది, తన ముద్దుమురిపెం తీర్చుకోవలసింది, తన చేతుల మీద పెరిగి పెద్దగావలసిన తన బిడ్డ, అన్న ఆర్ద్ర భావనతో తనువునదలై పరువుకు మించిన మమతతో ఉప్పొంగిపోయింది. తన కళ్ళలో మెరిసే ఆప్యాయతను ప్రత్యక్షమనుకున్న అరుంధతమ్మ కంట తడి తుడుచుకోవటం చూచి తన జన్మ ధన్యమైందనుకుంది. పసిపాప తనవంక చూచి కిలకిలా నవ్వితే పరవశమై పోయి పాపను గుండెలకు హత్తుకుంటూ భర్తను క్రీగంట చూచింది. తన కళ్ళ వెలుగుకు తన్మయుడై తన భర్త తృప్తితో చిందించిన చిరునవ్వు వెన్నెలకు తట్టుకోలేక సిగ్గుతో తల వంచుకొని బిడ్డను భద్రంగా భర్త చేతుల కందించింది. జన్మనక్షత్ర నామనక్షత్రాలు గుణించి బ్రాహ్మలు చెప్పగా చిరంజీవికి "మృత్యుంజయుడ"ని పేరు పెడుతున్నానన్నాడు లోకనాథం. చెయ్యెత్తి ఆశీర్వదించింది శకుంతల పదికాలాలు బిడ్డ తనపేరు నిలుపుకోవాలని.

ఆరునెల్లు లాగానే వెళ్ళాయి. రాత్రింబగళ్ళు లోకనాథం ఆఫీసు ఫైళ్ళలో కూరుకుపోతే అహర్నిశలూ శకుంతలకు పసిబిడ్డతోనే కాలక్షేపం. ఆ తల్లీబిడ్డల అన్యోన్యత చూసి పనిలేని పేరాయి అమ్మలక్కలు ముక్కున వేళ్ళేసుకున్నారు. అడపాదడపా అరుంధతమ్మ చూడవచ్చినప్పుడు తన బాధ వెళ్ళబోసుకుని "ఇదెంతమోప్పిందో ఈ పల్లెటూరిన ప్రేమ. ఓ కంట కనిపెడుతూండవే, మా తల్లీ, ఎవర్నీ నమ్మదగ్గ కాలం కాదిది" అని హెచ్చరించారుకూడాను.

"అదెంత పనిలే. ఇల్లు ఇగ్గా నే పండగైందే?" స్వత్వాన్ని విరూపించుకుంది అరుంధతమ్మ.

ఒకనాటి రాత్రి లోకనాథం ఇంట్లో లేడు. ఊరు మాటుమణిగింది. పాపను పక్కలో వేసుకుని మాగన్నుగా నిద్రపోతూంది శకుంతల. సరుకుల గదిలో "జరజర" శబ్దం వినిపించి, పిలకలేమన్నా సరుకులు లాక్కుపోతున్నవేమోనని లేచి పక్కనున్న మంచంమీద ఆ బిడ్డకోసం చూస్తే అక్కడ లేదు. పరుగున పోయి చూడగా దొడ్డి తలుపు తెరిచివుంది. సరుకుల గది సద్దుమణిగింది. లాంతరు ముట్టించి దొడ్డి గడప దిగేసరికి అరుంధతమ్మ ఎదురై, "నిశిరాత్రివేళ నిద్దరలేదావు, మనసుండబట్ట లేదా ఏమే మరదలుపిల్లా?" అని తన్ను కావలించుకుని పరామర్శించింది. దూరాన, దూరదూరంగా తొలగిపోతున్న బరువైన అడుగుల చప్పుడు వినిపించింది శకుంతలకు.

"సరుకుల గదిలో చప్పుడైనట్టుంది ఉలిక్కిపడి లేచి వచ్చాను, వదినా!" ఉన్న సంగతి వెళ్ళగక్కింది శకుంతల ఉండబట్టలేక.

"ఏటూ వినిపించింది? అనుకుంటూనే ఉన్నాను. నేను శంకకు లేచి చూచేసరికి దొడ్డితలుపు గడియ తీసి ఉంది! పడుకోబోయేముందు గడియబిగ్గి పదిలంగా వేసివున్నావో లేదో చూచుకోరాదటే? ఇంత పనిమరుపైతే ఎలాగే వెర్రిమాలోకం! పదపద, పట్టుపోస్తే ఉంచిన చోట ఉన్నాయో లేదో ఓ మారు చూడు." బరువు పరిశీలించబోయిన పడవెట్టుకుపోయింది సరుకుల గదిలోకి తన్ను తన ఆడబిడ్డ.

"అయ్యో, బియ్యప్పొట్టు కనపడదేమే? నువ్వుగాని దాన్ని వంటింట్లోకి పొద్దుటే గదా?"

"నా కెక్కడిది, వదినా, అంత బలం?" అయోమయంగా అడిగింది శకుంతల.

"అదెయ్యో, ఇదిపొంగాడు చేసిన. పొంగుగుండెలుయ్యో, నా తల్లీ!" గుండెలు బాదుకుంది అరుంధతమ్మ. "వాడొచ్చి ముందు నిల్చుంటాడే. నీ మతిమరుపు మండా! ఏనాడు నా వెంత గతి పట్టించేవే!"

"గడియబిగ్గి పదిలంగా వేసే పడుకున్నాను, వదినా." భయం భయంగా సకలం ఒప్పుకుంది. అరుంధతమ్మ శోకన్నాలలో అంతర్హితమైపోయింది!

"ఏం జరిగిందేమిటమ్మా?" ఇరుగువారి ప్రశ్నలు. "బావ లేనిసమయం చూస్తున్నాడు. వెళ్ళిపోతున్నారమ్మ"



అని మరదల్ని పురమాయించింది, "ఏం తెగ్గా, వెళ్ళండి" అని ఊరివాళ్ళ పంపేసి, "చ్యవనుడొ పిచ్చిచేట''ని తీర్మానించుకుంది, వీధి తలుపు మూసి లోపలికి తిరిగి వస్తూ అరుంధతమ్మ.

జరిగిన సంగతి లోకనాథానికి తెలిసిందో లేదో తెలియదుగాని, నాటినించీ ఆలుమగలు ఎడమొహం పెడమొహంగా ఉండటంమటుకు చూసిన వాళ్ళెవరైనా ఇట్టే చెప్పెయ్యగలరు. చీటికీ మాటికీ చిరాకులు పెరుగుతున్నాయి ఇంటిలోను. ఆఫీసు టైమైపోగానే ఇంటికి వస్తున్నాడన్న మాటమటుకు నిజమేగాని లోకనాథం, వెనక ఇంటికొస్తున్నప్పుడు నాలుగు రోజులక్రితం ఉన్న కలిమిడి ఇప్పుడింట ఉన్న సభ్యులకు గుండెల్లో ఇంకెక్కడా కనబడ్డంలేదు.

"ఆ మనుషుల ఆస్తి ఇంత తరుగుపోయిందేం? ఈ మిరపకాయ ఇంత త్వరగా అయిపోయినయ్యేం?" ఇంతమందింటి మనిషికి వాయినిచ్చే మాట ఆమె పీకలేదు. మెట్టుకు ఎదురుచెప్పేడ్ కాదు లోకంతీరు. తన వ్యక్తిత్వం గుర్తించకుండా, గలించిన భార్య అనుగుణాడల్లో పడుమన్నా లట్టుకోగలిగిందగాని తన నిజాయితీ భర్త శంకిస్తున్నందుకుమాత్రం తట్టుకోలేకపోయింది ఆ ఇల్లాలు. గుండె రాయి చేసుకుని జీవన్నంతా కాలం వెళ్ళబుచ్చుతున్నది తీరని బాధలు పెంచుకోటాని లోగి భావనంగా!

కళాకాంతుల్లేని పెద్దల మొహాలు చూసి దిగులుపడి పోతూ పసగవోతున్నాడు బాబు.

"ఏందుకే, అమ్మా, ఎప్పుడూ ఏవో దిగులుగా ఉంటావ్?" అమాయకంగా అడిగిన ఆ పసివాడియొక్క ప్రశ్నకు జవాబు చెప్పలేక కన్నీళ్ళ పెట్టుకుంది, బాధలో తప్పు తన సంబాళించుకుని, "ఏం లేదు, బాబూ. నువ్వు పెరిగి పెద్దవాడివై నాకు పేరు తెస్తావని ఎదురుచూస్తున్నా అంతే" అనేది.

"ఏవో దాస్తున్నావు. నాకు చెప్పవమ్మా" అని గుచ్చి గుచ్చి అడిగేవాడు ఆ అరేళ్ళ కుర్రాడు. ఏమీ చెప్పలేక మాట మార్చేది తల్లి.


ఆలుమగలమధ్య అంతరం పెరిగినకొద్దీ సంసార పమేతంగా నప్పి పట్టించుకోవడం తగ్గ వేసింది అరుంధతమ్మ.

"అమ్మమను పదేళ్ళ వచ్చాయా, హైస్కూలు ఫస్టుఫారంలో చేర్పించాలని తీసుకొచ్చారా, అన్నాయ్! కాస్త పెద్దన్నయ్యకు చెప్పేం, నీ మాట కాదనడులే. వాడి చోటా చెయి కాల్చుకుంటున్నవాడి కడుపుకు ఉంటే పోలా? ఒక్కగానొక్క ఆడబిడ్డని. నాకూ పదిరోజులపాటు ఉన్నా నీ ఉప్పు పెచ్చరం తినడం తగ్గేది! ఏమంటావు?" పక్కింటివాళ్ళ వస్తుంది తన ఘనాకైకి రాగి!

"అవ్వే, కావాలని చెప్పేట పెట్టి కాదు పొమ్మనే టంత సిమ్మెల్లి కాదులే, అరూ!" పౌరుషం పొడుచుకున్నాడు లోకనాథం.

"అమ్మా, చూడవే, అన్నాలట ఆడుకుంటుంటే వదిన బియ్యం అప్పుడొక్క దాచుకుని అయిపోయింది పొమ్మంటున్నది! విలపెట్టి ఒడి దులిపేస్తే ఓడిలా రాలినయ్యి! నేను పోయి చెప్తుంటే అత్తయ్యను పిలిచి అల్లరి చేసింది. అత్తయ్య నా మాటే వినిపించుకోకుండా నా చెంప పగలగొట్టింది.

"దొంగతల్లి పెంపకంలో మంచి బుద్ధి లెలా



గోపాలుడు

చిత్రం—యస్. ఆశీర్వాదం (డి. రాపులపాలెం)

వస్తాయి అని విన్నాడివి నువ్వు పదమ్మా! మావయ్యా, చెంపలా వాయించిందోయ్!" అంటూ, ఉబుకు వెరగని ఆ అమాయకుడి పిటారికి నవ్వ్యా ఏడుస్తూ కలిసి వచ్చాయి లోకనాథానికి. బిడ్డను సందిట పెట్టుకుని, "నువ్వు పేడే ఏడకుండుగాన్నా, బాబూ!" అని ఓదార్చింది తల నిమురుతూ.

"ఈ పెళ్ళి చేసి చేతులారా నీ సుఖశాంతులకు అడ్డువు వేశాన్రా, లోకం!" ఎప్పుడొచ్చాడో వచ్చిన అన్నను ఓదార్చింది అరుంధతమ్మ. "పిల్లవాడు దీని పెంపకంలో మకురుతనం నేర్చుకుని మన మాట వినకుండా పోతున్నాడురా! ముందుచూపుతో చెబుతున్నాను, ఇప్పటికైనా పనవలేదా, శ్రావణ మంగళవారాల నోమంటూ నీ పెళ్ళాన్ని ఈ నెల్లాళ్ళు పుట్టింట అట్టిపెట్టు. అది పడుం టుండగా వీడు మనకు మాలిమి కడు."


"అలాగేలేవే!" ఆఫీసు గొడవల్లో తమ్మి తమతమతో వచ్చిన లోకనాథం విసుక్కున్నాడు. ఒడిగి పుచ్చుకున్న పదాలు చిటికెలమీద అంటుకు పసుపు ఖాతో అందజేసిన చెయ్యి అదుర్దలుమ్మి కలియుగంలో అవతరించిన కైకమ్మంటే నమ్మండి! అగు పైసల కాద్దుమన్నట్టు లో హాడుగొట్టి మన్నటికీ రప్పించాడు బావమరిదిని శాసించి చాలుటుంటే లరిషదు పొందిన లోకనాథం.

"అమ్మా, నేనూ వస్తానే నీవెంట" అని అల్లరి చేస్తున్న బాబును వారిస్తూ, మనసులో బాధను మనసులోనే అణుచుకుని, "వద్దు, బాబూ, మళ్ళీ త్వరగానే వచ్చేస్తాగా. ఈలోగా పదినతో ఆడుకుంటూ ఉండేం!" అని నచ్చచెప్పింది తల్లి.

"పద్దమ్మా, పదిన మంచిది కాదు. కొట్టాడి కొడుతుంది. నేనుండను." బుంగమూతి పెట్టి మొహం ముడుచుకున్నాడు బాబు.

"తప్పు, బాబూ, పదిన పేకండు పెట్టది. దాన్ని చెడ్డదనకూడదు. బుద్ధిగా ఆడుకుంటావుండేం?" ఒడికి పొంగుతున్న కన్నీళ్ళ ఒత్తుకుంటూ మొహం పక్కకు తిప్పుకుంది.

"పసుపు తీస్తావా, అమ్మా, నేను నీవెంట వస్తానని అల్లరిచెయ్యనులే. వెళ్ళు." బతిమాలాడు బాబు.

ముత్యాలవంటి తెల్లటి దంతములు.

సులభమైన డెంటానిక్ అలవాటును చేసుకుంటే మీరు అందమైన దంతాలను ఆరోగ్యవంతమైన చిగుళ్ళను నిశ్చయముగా పొందగలరు.


సాదాగాను, క్లోరోఫిల్‌తోను లభిస్తున్నది.

బెంగాల్ కెమికల్స్

డెంటానిక్

ఆంటిసెప్టిక్ పళ్ళపొడి

కలకత్తా • బొంబాయి • కాన్పూరు • ఢిల్లీ



"ఆఁ, అట్లా ఉండాలి ధైర్యంగా మగపిల్లలు" బాబు గడ్డం పుడికి నొసలు ముద్దుపెట్టుకుని గిరుక్కున వెనుదిరిగి భర్త పాదాలమీద వాలి, కళ్లకద్దుకుని జాలిగా అతని కళ్లల్లోకి చూచి, "వెళ్లొస్తానండీ" అని సెలవుపుచ్చుకుని బయలుదేరింది, వెంటపెట్టుకు వెళ్లవచ్చిన తమ్ముడివెంట శకుంతల.

తీరా తల్లి వెళ్ళుతున్నదని తెలిసేసరికి ఉండబట్టలేక, "అమ్మా!" అని చేతులు జాపి బావురుమన్నాడు, ఎప్పుడూ తల్లిని విడిచి ఎరగని బాబు.

"బాబా!" పెంచిన ప్రేమ వెల్లువై కట్టలు తెంచుకుంది. శకుంతల వెనుదిరిగి చూడకుండా ఉండలేకపోయింది.

"నాన్నా, నాన్నా! అమ్మనుండమను, నాన్నా. మనకి అన్నం పెడుతుంది." తండ్రి కాళ్లకు చేతులు పెనవేసి బతిమలాడాడు బాబు.

"ఛీ, ఊరుకో, అత్తయ్యలేదూ అన్నంపెట్టడానికి?" తత్త్వం బోధించాడు తండ్రిగా, లోకజ్ఞానం తెలిసిన లోకనాథం. "అత్తయ్యతో, వదినతో మకుఖలనం చూని మంచిగా ఉండు."

ఒంటరి జీవితం ఒంటబట్టించుకున్న లోకనాథం మళ్లీ తన ఫైళ్ల పాతర్లో తేలిగ్గానే కూరుకుపోయాడు గాని బాబుమాత్రం పట్ట శక్యంకాకుండా ఉన్నాడు. ఐదో తరగతిలో ప్రవేశించిన సంధ్యారాణి ఆశోకుడూ, అక్బరూ చేసిన ఘనకార్యాలు నూరిపోస్తూంటే మతి పెద్ద మేధి గుడ్లప్పగించి చూస్తూ ఊరుకునేవాడు.

"పిడికి పాలుగో ఎక్కమే రాదు, మామయ్యా!" సంధ్యారాణి మేనమామకు కంప్లెయింటు చేసింది. 'తేరగా తిండి దొరుకుతూంటే వాడికి చదువబ్బుతుందిటే, పిచ్చితల్లీ. నువ్వుమటుకు ఆ నిద్దరమత్తు ఎయాతో పెట్టుకోక చక్కగా చదువుకో." కూతుర్ని గొండకెత్తేసేది అన్నగారి బరువు అధికారం వకాల్తా పుచ్చుకున్న అరుంధతమ్మ.

"అమ్మ ఉంటే నా కన్నీ నేర్పుతుంది. మీరంతా కష్టపెడిపించటానికి మా అమ్మ నెక్కడికో పంపించేశారు. మా అమ్మను నాకు తెచ్చిపెట్టండి. లేకపోతే నేను బడికి పోను, అన్నమే తిన్ను!" కడసారి ప్రతిఘటింపుగా భీష్మ పెట్టుకున్నాడు బాబు.

"చూశావ్రటా, అన్నాయ్, పిడిక మనమాటేం వింటాడ్రా? మహాతల్లి పిడికేం మందు నూరిపోసిందో, అస్తమానం 'అమ్మా, అమ్మా' అని కలవరింపేతప్ప మరో మాటే లేదు! సవతితల్లిమాత్రం చెయ్యక చెయ్యాం మనం! నీ కెందుకు, నువ్వు చూస్తూండు. వీణ్ణి నేను దోవన పెడతాను."

లోకనాథానికి నచ్చజెప్పి బాబు నెత్తుకుని లాలనగా నడుస్తూ, "మా బాబు, మంచి వాడివికదూ. నా మాట వినవూ. అమ్మ చచ్చిపోయింది. మరి రాదు" అంది.

"శివశివ!" మనసులోనే అనుకున్నాడు లోకనాథం, చెల్లెలి యుక్తికి అడ్డుపడటం ఇష్టంలేక.

"ఏం, ఎందుకు రాదూ? అల్లరిచెయ్యను. వదినతో ఆడుకుంటానని చెప్పానుగా అమ్మకు? అమ్మకు నామీద కోపం వచ్చిందా?"

"లేదు, బాబూ. అమ్మకు నీమీద కోపం లేదు. నువ్వు బుద్ధిగా అన్నం తిని చక్కగా చదువుకుంటే అమ్మ స్వర్గాన్నించి చూచి సంతోషిస్తుంది. అల్లరి గాని చేశావంటే అమ్మ దయ్యమై నిన్ను పీక్కు తింటుంది." చెల్లెలి అనునయానికి చేటంత మొహం చేసుకున్నాడు లోకనాథం.

"ఎద్దత్తయ్యా, వద్దు. అమ్మ దయ్యమైతే నే చూళ్లేను. అల్లరి చెయ్యనని కబురు చెయ్యం డమ్మకు. అమ్మా, నేనుచక్కగాచదువుకుంటానమ్మా. అత్తయ్యతో వదినతోపోట్లాడను. అమ్మా, నిన్నుచూడాలనుందమ్మా ఒక్కసారి కనిపించవూ?" ఆకాశంవైపు చూచి అమ్మను పిలిచాడు బాబు.

"మళ్లీ అదే మాటా? స్వర్గానికి వెళ్లినవాళ్లు దయ్యమైతేతప్ప కిందికి దిగలేరు." మందలించింది మేనత్త.

"ఒయ్.వే, అత్తయ్యా, నేనుగూడావచ్చిపోతేస్వర్గంలో కెళ్లి అమ్మను చూడచ్చా?" వినలేక కార్యభారం చెల్లెలి చేతుల్లో వదిలేసి దూరంగా వెళ్లిపోయినాడు లోకనాథం.

"అక్కడికెళ్లి చూస్తే అమ్మ దయ్యమైపోదా అత్తయ్యా?"

"ఊఁ హూఁ!"


"కిందికి దిగొస్తే దయ్యమైపోతుందన్నమాట! అంతేగా?"

"అంతే!"

"స్వర్గంలో అమ్మ నాకోసం ఎదురుచూస్తుంటుందా?"

"ఓ!" హామీ ఇచ్చింది అరుంధతమ్మ, ఆ మాటలు వినటంలేదని అటూ ఇటూ చూచి దృష్టి చేసుకుని.

"అయితే నన్నుకూడా తొరగా పంపించత్తయ్యా స్వర్గానికి." అరుంధతమ్మ గట్టిగుండెకూడా ఆ అమాయికతకు చిరునవ్వు నవ్వకుండా ఉండలేకపోయింది!

# శ్రీ వాణీ సాహిత్య క్రాస్‌వర్డ్ పజిల్ నెం. 13


(Licensed by the District Collector, Warangal. L. No. 1 Dt. 8-10-67)

ఈ పజిల్ తాలూకు కీ సొల్యూషన్ జిల్లా కలెక్టరుగారి కార్యాలయములో సీలు చేయబడినది

## రూ. 800 లు
## పోటీచేసి గెలుపొందండి!

మొదటి బహుమతి: రు. 400 రైట్ ఆన్సర్
రెండవ బహుమతి: రు. 250 ఒకతప్పు ఆన్సర్
3 వ బహుమతి: రు. 150 రెండు తప్పుల ఆన్సర్

నిఘంటువు : శబ్దార్థ చంద్రిక



ముగింపు తేది : 30 — 8 — 1968

### పజిల్ నెం. 13. ఆధారములు

**అడ్డము:—** (1) అశోకుని యనంతరము బౌద్ధమత ప్రచారకులలో ఈతడు ముఖ్యుడు. (3) ప్రజలు తమ నాయకులకు తరచు యిది చేస్తుంటారు. (5) శ్రీకృష్ణుని చేతి దీని రవళి లోకాన్నంత టినీ సమ్మోహపరచెనట. (7) రెప్పపాటు లేనివారు. (12) పూర్వము చాటింపునకు ప్రకటనలకు దీన్ని ఉపయోగించేవారు. (13) లక్ష్మీదేవి. (14) హిరణ్యాక్షుడు దీని సంతనూ చాపవలె చుట్టెనట. (15) ఎత్తయిన ఒక జంతువుయొక్క పిల్ల. (17) లేదు అని చెప్పుటకు వాడబడే అవ్యయము. (18) పూర్వము రాజులు దీనిని తలపై ధరించెడివారు. (21) ఇది యెక్కువగా తీపి పదార్థాలమీద ముసురు తుంది. (22) వింటినారి. (23) ఇది చేసిన వారికి పరకము తప్పదందురు.

**నిలువు:—** (1) పుణ్యాత్ములకిది ప్రాప్తించునట. (2) ప్రతివారు దేవుని గూర్చి యిది చేస్తారు. (3) తిథులలో నొకటి. (4) ఒక దానిని చూచి వ్రాసినది. (6) రాజమార్గము. (8) ఉత్కృష్ట కాంతి. (9) స్త్రీలకు దీనియందు శ్రద్ధ మెండు. (10) శ్రీకృష్ణుడు నివసించిన పట్టణం. (11) ఒకానొక క్రూర మృగము. (13) వంటచేయుటకుపయోగపడు పవిధి. (16) భగవంతునిపట్ల మనము మాపవలసి నదిదియే. (19) కాగిన పాలపై ఏర్పడు తెట్టె. (20) యుద్ధ సమయములో సైనికులకుపయోగపడే వాహనము.

## కూపను ఒక్కింటికి ఒక్క రూపాయి మాత్రమే

**నిబంధనలు:-** 1. కూపనులు దిద్దుపులు, కొట్టివేతలు లేకుండా తెల్లకాగితముపై చదరము గళ్ళరూపములో గీసి చక్కగా సిరాతో వ్రాసి పంపవచ్చును. లేదా 30 పైసల పోస్టేజి పంపినచో అచ్చుకూపనులు పంపుదుము. కాని లిస్టు రూపములో వ్రాయబడిన కూపనులు చెల్లనేరవు. 2. ప్రవేశరుసుము ప్రతి కూపనుకు ఒక్క రూపాయి చొప్పున నగదు రూపమునగాని మనియార్డర్ లేక క్రాస్‌చేయని పోస్టల్ ఆర్డర్ ద్వారాగాని పంపవలెను. మనియార్డరైనచో M.O. రసీదు కూపనుతో తప్పక జతచేసి పంపవలెను. లేనిచో కూపనులు పోటీలో సంబంధించబడవు. 3. ఒక పేరుతో రెండు కూపనులకంటె యెక్కువ పంపరాదు. ప్రతి కూపనుపైన మరియు పోస్టల్ ఆర్డర్, మనియార్డర్ ఫారముల వెనుక భాగమున తప్పక పోటీదారుని పూర్తి పేరు, అడ్రసు వగైరా విశదముగా వ్రాయవలెను. 4. కూపనులు ముగింపు తేది సాయంత్రం 8 గంటల లోపుగా మాకు చేరునట్లు పంపాలి. నియమిత సమయము దాటిన తరువాత వచ్చిన కూపనులు పోటీలో చేర్చబడవు. 5. ఈ పజిల్సులో ప్రతి పోటీదారు తాను పంపే రైటు మొదలు రెండు తప్పుల వరకు గల ప్రతి కూపనుకు బహుమతి పొందవచ్చును. 6 (a). కీసొల్యూషను మాత్రము "ఆంధ్రపత్రిక" తెలుగు దినపత్రికలో ముగింపు తేదీ తరువాత ఒక వారములో ప్రకటించబడును. విజేతల లిస్టు, కొత్త పజిలు కూపనులు వగైరా కావలసినవారు 30 పైసల పోస్టేజి పంపి తెప్పించుకొనవలెను. 6 (b). తమ కూపనుల పునఃపరిశీలన కోరే పోటీదారులు విజేతల లిస్టు ప్రకటించబడిన తేదీ లగాయతు 30 దినముల లోపుగా రూ. 5 లు స్క్రూటినీ ఫీజు క్రింద మనియార్డరు ద్వారా పంపుతూ ఒక దరఖాస్తు స్క్రూటినీ కమిటీ ఛైర్మన్‌గారిపేర వ్రాసి, M.O. రసీదు దానితో తప్పక జతపరచి మేనేజర్ అడ్రసుకు పంపవలెను. అప్పుడు ఏతైనంత త్వరలో కమిటీ నిర్ణయాన్ని పోటీదారులకు తెల్పుదుము. అట్టి పోటీదారులు విజేతలేయైనచో రావలసిన బహుమతి మొత్తంతో పాటు స్క్రూటినీ ఫీజుకూడ తిరిగి పంపించబడును. కానిచో స్క్రూటినీ ఫీజు వాపసు చేయబడదు. నిర్ణీత గడువు దాటిన తరువాత ఎట్టి ఆక్షేపణలు అంగీకరింపబడవు. 7. కీ సొల్యూషన్‌లోని మాటకు సరిపోని ప్రతి మాట ఒక తప్పుగా నెంచబడును. 8. ఈ పజిలు తాలూకు అన్ని విషయములలో మేనేజరుదే తుది నిర్ణయము. 9. ఇండియాలో తప్ప యితర దేశములలో నివసించువారు ఈ పోటీలో పాల్గొనుట నిషేధించడమైనది. 10. పై నిబంధనలు ప్రభుత్వ రూల్సు ననుసరించి రూపొందించబడినవి కావున పోటీదారు లెల్లరు పాటించి సహకరింప గోరుచున్నాము. 11. కూపనులు, మనియార్డర్లు ఈ దిగువ అడ్రసుకు మాత్రమే పంపాలి.

The Manager, SRI VANI SAHITYA PUZZLES, Warangal-2. (A.P.)


"నన్ను చెప్పినట్లల్లా వింటావా, మరి?"

"అల్లరోచెయ్యనుగా?"

"మా బాబు మంచివాడు!" ముద్దుల్లో ముంచెత్తింది బాబును, తన దోవలో అఖరు ముళ్ళను పెరికి పారవేసుకున్న సంతోషంలో అరుంధతమ్మ.

బాబు రోజు బడికి వెళుతున్నాడు. పాఠాలు తెలియకపోతే మళ్ళీ మళ్ళీ చదువుతున్నాడు. 'మందకొడి వెధవ్వి. నీకు చదువు ఒంటబట్టద'ని పంతులు కొడితే పళ్ళు బిగబట్టి ఓర్చుకుంటున్నాడు. పిలిచినప్పుడు వెళ్ళి కంచంలో వడ్డించిన పిడికెడన్నం తిని మెదలకుండా అమ్మ గదిలోకి వెళ్ళి ఒంటరిగా కూర్చుని "అమ్మా, నాకు చదువు రావటంలేదమ్మా. అందరూ నన్ను బండబ్బాయని వెక్కిరిస్తున్నారు. నేను చదువుతూనే ఉన్నానమ్మా. ఇంక చదువుతానమ్మా, నామీద కోపం తెచ్చుకోకమ్మా, నువ్వు దయ్యమై తేనేను చూళ్ళేను." బతిమాలుకుంటున్న బాబు గొణుగుడు విని మొదట్లో చెల్లెలి నేర్పుకు సంబరపడ్డా, రానురాను బిడ్డ వెర్రివాడై పోతాడేమోనని బాధపడుతున్నాడు లోకనాథం.

అహర్నిశలూ నిద్రాహారాలు మాని చిన్న ఎక్కాలు వడి బట్టీపట్టాడు బాబు. అశోకుడు తవ్వించిన బావులూ, పాతించిన చెట్లూ అతని కళ్ళముందు గిరగిరా సినిమారీల్లా తిరుగుతున్నాయి! "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎవరు?" పంతులు అడిగీ అడక్కముందే కుడిచేతి బొటనవేలికి చూపుడువేలు కొట్టుకుంటూ "శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు" అని జవాబుని చెప్పేస్తున్నాడు. అతని తెలివితేటలకు పంతులు సరేసరి. అరుంధతమ్మా సంధ్యారాణీ ముక్కున వేలేసుకుంటున్నారు! తన బిడ్డను తెలివిన పడేసినందుకు చెల్లెలికి ధన్యవాదాలు చెప్పుకుంటున్నాడు లోకనాథం!

ఉన్నట్టుండి ఉప్పెనలా ముంచుకువచ్చింది విషజ్వరం బాబుకు. మూడు రోజులపాటు మూసిన కన్ను తెరవలేదు. అల్లోపతీ, హోమియోపతీ, ఆయుర్వేదిక్, యునానీ డాక్టర్లందరూ పెదవి విరిచారు. గాలి ధూళి అని మంత్రం వేయించినా ప్రయోజనం లేకపోయింది.

"బాబు సీరియస్, గోవిందా." శకుంతల పేరిట పెద్దిగాం పడేసి గ్రామోద్యోగిగా తన సాటధర్మం నెరవేర్చుకున్నాడు అంటే సట్టుని గోవిందయ్య! కక్కనూ మింగనూ కుదరని కంపరంతో కాలుగాలిన పిల్లిలా గదిలోకీ బయటికీ తిరుగుతున్నాడు లోకనాథం! కూతుర్ని బెంగపడకుండా గుండెలకు హత్తుకుంటున్నది అరుంధతమ్మ. ముప్పేల గలగల వినిపించి బయటికి వచ్చి చూశాడు లోకనాథం. ఎద్దుబండి దిగి ఆత్రంగా లోపలకు వస్తున్న శకుంతలను గడపలోనే అడ్డుకుని వద్దని వారించాడు లోకనాథం.

"బాబును ఒక్కసారి కళ్ళతో చూసుకుంటానండి." పాదాలు పట్టుకు ప్రాధేయపడింది శకుంతల.

"వద్దమ్మా, వద్దు! రావద్దు! గుంటలుబడ్డ దవడలూ, కరుచుకుపోయిన పళ్ళూ—నీ దయ్యం రూపం నే చూళ్ళేను! రావద్దు, రావద్దు, అమ్మా!" గావుకేక వినిపించింది గదిలోనించి బాబుకంఠం!

అరుంధతమ్మ లోపలినించి పరిగెత్తుకువచ్చి, వాకిట్లో నిలబడిఉన్న లోకనాథాన్ని వాటేసుకుని, "అన్నయ్యా!" అని బావురుమన్నది.

ఆ అన్నాచెల్లెళ్ళ ఆక్రోశంలో పక్కన నిలబడ్డ మూగజీవి ఆత్మక్షోభ అర్థం చేసుకునే వ్యవధి ఎవరికీ లేకపోయింది!

★